నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది(దత్తపది)

(అ)ణగిమణగియుండు , నాదరించు పరుల
(రు)జువు గాను పలుకు రోజురోజు
గు(ణ)ము మంచిదైన రణముసమసిపోవు
తప్పుజేయబోకు (ము)ప్పుసుమ్ము

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 188 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 18-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

## భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోంది.

ఢిల్లీ

భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి నోరు పారేసుకున్నారు. సరిహద్దుల్లో భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాలిబన్లతో సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు.ఓ టెలివిజన్ ఛానెల్‌తో ఖవాజా ఆసిఫ్ మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సరిహద్దులో ఉద్రిక్తతలు తీవ్రమయ్యే అవకాశం ఉందా? అని విలేకరు ప్రశ్నించగా అందుకు ఆయన బదులిస్తూ.. 'ఖచ్చితంగా.. దాన్ని తోసిపుచ్చలేము. అందుకు బలమైన అవకాశాలు ఉన్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ విషయంలో ఆఫ్ఘాన్, భారత్ అనుచితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. సరిహద్దుల్లో భారత్ డర్టీగేమ్స్ ఆడుతోందని వ్యాఖ్యానించారు. రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు.యుద్ధ పరిస్థితులపై ప్రతిస్పందించడానికి ఇప్పటికే వ్యూహాలను రూపొందించినట్లు ఈ సందర్భంగా ఖవాజా ఆసిఫ్ తెలిపారు. అయితే, యుద్ధ వ్యూహాలను బహిరంగంగా చర్చించలేనంటూ వ్యాఖ్యానించారు. ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా -మిగతా 2 లో

# బీసీ బిల్లును అడ్డుకున్న పాపం

# బీజేపీదే

### బిల్లును అడ్డుకోవడంవల్లనే బీసీ బంద్

- బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బీజేపీని డిమాండ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ -మిగతా 2 లో




## బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్రం బంద్

- బీసీ సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
- బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు

హైదరాబాద్,

బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో -మిగతా 2 లో



### గుజరాత్‌లో కొలువుదీరిన

## కొత్త మంత్రివర్గం

- 26మంది కొత్త మంత్రుల ప్రమాణం
- క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు

గాంధీనగర్,

గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా పక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా -మిగతా 2 లో

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

- యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్
- ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు



హైదరాబాద్,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ -మిగతా 2 లో

## విజయ్ పార్టీకి గుర్తింపు లేదు..

- కరూర్ కేసులో మద్రాసు హైకోర్టుకు ఈసీ వెల్లడి

చెన్నై:

తమిళనాడు నటుడు విజయ్ రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కజగం (టీవీకే)కు గుర్తింపు లేదని ఎన్నికల కమిషన్ (ఈసీ) స్పష్టం చేసింది. కరూర్ ర్యాలీ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా మద్రాసు హైకోర్టుకు ఈ విషయాన్ని తెలియజేసింది. నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీగా టీవీకే అర్హత సాధించేందుకు అవసరమైన ప్రమాణాలను అందుకోలేదని ఈసీ తరుపు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్ కోర్టుకు వెల్లడించారు. ఒక రాజకీయ పార్టీ గుర్తింపు పొందాలంటే పోలైన చెల్లుబాటు ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు, అసెంబ్లీలో రెండు సీట్లు లేదా లోక్‌సభలో ఒక సీటు సాధించడం వంటి ఈసీ నిర్దేశించిన ప్రమాణాలను అందుకోవాలని వివరించారు.కాగా, సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో విజయ్ నిర్వహించిన -మిగతా 2 లో



# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

### ప్రభుత్వం, ఈసీని ప్రశ్నించిన హైకోర్టు

### గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా



హైదరాబాద్,

తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, -మిగతా 2 లో

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

- అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ
- మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



నల్లగొండ

మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని -మిగతా 2 లో



## ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు

- ఆత్మగౌరవంతో వారు ఎదిగేలా చేయాలి
- అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంపై బాబు

అమరావతి,

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సంధ్బంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ -మిగతా 2 లో

## రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా గన్ కల్చర్



- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్

: రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి -మిగతా 2 లో

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు అప్పగింత
- వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం

రాయపూర్,

:మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. -మిగతా 2 లో



## భారత్ డర్టీ గేమ్స్ ఆడుతోంది.

(మొదటి తరువాయి)

ఉన్నామంటూ ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కాగా, ఖవాజా ఆసిఫ్ ఇప్పటికే భారత్ తరఫున ఆఫ్ఘాన్ పరోక్ష యుద్ధం చేస్తుందంటూ నిందలు మోపే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.

## బంద్ ఫర్ జస్టిస్..నేడు రాష్ట్ర బంద్

(మొదటి తరువాయి)

ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

(మొదటి తరువాయి)

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

## విజయ్ పార్టీకి గుర్తింపు లేదు..

(మొదటి తరువాయి)

ర్యాలీలో తొక్కిసలాట జరుగడంతో 41 మంది మరణించారు. మధురై బెంచ్ న్యాయవాది దీనిపై హైకోర్టులో పిటిషన్ వేశారు. టీవీకే పార్టీ రిజిస్ట్రేషన్ లేదా గుర్తింపును రద్దు చేయాలని నటుడు విజయ్‌పై అదనపు అభియోగాలను ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.మరోవైపు చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ సందర్భంగా విజయ్ పార్టీకి ఎలాంటి గుర్తింపు లేదని ఈసీ తరుపు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

(మొదటి తరువాయి)

కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు.ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

## బీసీ బిల్లును అడ్డుకున్న పాపం బీజేపీదే

(మొదటి తరువాయి)

ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు



చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

(మొదటి తరువాయి)

ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్.



ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు.

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

## ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు

(మొదటి తరువాయి)

పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

(మొదటి తరువాయి)

కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

(మొదటి తరువాయి)

ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

(మొదటి తరువాయి)

హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి.

## 2025 అక్టోబర్ 18, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
ఆశ్వయుజ మాసం
కృష్ణ పక్షం

**తిథి**
ఏకాదశి (పాపాంకుశ ఏకాదశి): అక్టోబర్ 17 ఉదయం 10:57 అక్టోబర్ 18 ఉదయం 9:49 వరకు
ద్వాదశి: అక్టోబర్ 18 ఉదయం 9:49 అక్టోబర్ 19 ఉదయం 9:02 వరకు

**నక్షత్రం**
మఖ: అక్టోబర్ 17 సాయంత్రం 5:48 అక్టోబర్ 18 సాయంత్రం 8:04 వరకు
పూర్వఫల్గుని: అక్టోబర్ 18 సాయంత్రం 8:04 అక్టోబర్ 19 రాత్రి 10:14 వరకు

**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:41 - 5:25
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:39 - 12:24
అమృతకాలం: రాత్రి 11:49 - 1:28

**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:06 - 10:34
యమగండం: ఉదయం 1:31 - 3:00 మధ్యాహ్నం
దుర్ముహూర్తం: ఉదయం 6:12 - 6:58, మధ్యాహ్నం 7:40 - 8:26
వర్జ్యం: ఉదయం 10:48 - మధ్యాహ్నం 12:28

# పంజాబ్‌లో గోల్డెన్ టెంపుల్ దర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మూడు రోజుల పర్యటనలో భాగంగా పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ గోల్డెన్ టెంపుల్‌ను శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, విశిష్టతను వివరించారు. రాత్రి వేళల్లో బంగారపు కాంతుల్లో మెరిసే ఆలయం అద్భుతంగా కనిపిస్తోందని మంత్రి సంజయ్ పేర్కొన్నారు. అంతకుముందు ఆయన శ్రీనగర్‌లో పర్యటించారు. ఆలిండియా జూడో పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం శ్రీనగర్ సమీపంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశం దచ్చిగాం నేషనల్ పార్క్‌ను సందర్శించారు. 141 చ.కిమీ విస్తీర్ణంలో ఉన్న ఈ పార్క్‌ను 1910లో మహారాజా హరిసింగ్ స్థాపించారు. 1981లో నేషనల్ పార్క్‌గా గుర్తింపు పొందిన ఈ ప్రాంతం హంగుల్ జింక, హిమాలయన్ నల్ల ఎలుగుబంటి, మస్క్ డీర్, లెపర్డ్, జంగిల్ క్యాట్ వంటి అరుదైన జంతువులకు ఆశ్రయంగా నిలుస్తోంది. పార్క్ విశిష్టతను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ దాదాపు మూడు గంటలపాటు పార్క్‌లో తిరిగారు. కేంద్ర భద్రతా బలగాలు 'ఆపరేషన్ మహదేవ్' నిర్వహించిన ప్రాంతానికి సమీపంలోనే ఈ పార్క్ ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన జమ్మూకాశ్మీర్ పోలీసు ఉన్నతాధికారులతో కలిసి అల్పాహారం సేవించారు.శ్రీనగర్ నుండి అమృత్‌సర్ చేరుకున్న బండి సంజయ్ స్థానిక బీజేపీ కార్యాలయాన్ని సందర్శించారు. విమానాశ్రయంలోనే బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యాలయంలో కార్యకర్తలు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. శనివారం పంజాబ్‌లో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను, మారుమూల గ్రామాలను సందర్శించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకోనున్నట్లు కేంద్ర మంత్రి కార్యాలయం తెలిపింది.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు



**షాద్‌నగర్, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ– "బీసీల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటినుంచో కట్టుబడి ఉంది. గతంలోనూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల అది అమలుకాకపోయింది," అని పేర్కొన్నారు.బీసీలందరూ ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, చట్టపరంగా రిజర్వేషన్లు సాధించగలిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. "రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లను చేర్చించి, పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించేందుకు బీసీ సమాజం సమగ్రంగా ఉద్యమించాలి," అని అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ విజయం తధ్యం

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్‌లోని 279, 282 పోలింగ్ బూత్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం కోసం ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నగర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది. కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో బూత్ స్థానిక నాయకులు నాగమణి, ఉమా, రాణి, అవినాష్ మారుతీ, 279, 282 ఇన్‌చార్జులు పిఎన్ గౌడ్, మహిపాల్, సాయి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, గౌస్, ప్రశాంత్, మహేష్, కిషోర్,రామకృష్ణ, మహాదేవపూర్ రవీందర్ రెడ్డి, చెరుకుపల్లి సర్పంచ్ ప్రేమ్ కుమార్, నరసప్పగూడ ఉపసర్పంచ్ శేఖర్, యువ నాయకులు దినేష్, సుధీర్, మధు, సురేందర్, పెరుమల్ రెడ్డి, ప్రవీణ్, క్రిష్ణ, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలిగా క్రీడలు

## కేంద్ర మంత్రి బండి సంజయ్


**శ్రీనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి పౌరుడి జీవితంలో క్రీడలు జీవనశైలి కావాల్సిందేనని, దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.శ్రీనగర్‌లో అంగరంగ వైభవంగా జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ (2025%-%26) ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో యువతకు క్రీడా రంగంలో అద్భుతమైన అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. 'ఖేలో ఇండియా', 'ఫిట్ ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా పోలీస్, పారామిలటరీ సిబ్బందిలో




క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాం," అని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ పర్యటనలో భాగంగా శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో మంత్రి బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. గతంలో తెలంగాణలో పనిచేసి ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ డీజీపీగా ఉన్న నళినీ ప్రభాత్, అదనపు డీజీపీ ఆనంద్, అనురాగ్ కుమార్, ఏఐపీఎస్‌సీబీ, జమ్మూ కాశ్మీర్ పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీస్, కేంద్ర పారామిలటరీ సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మంత్రి బహుమతులు అందజేశారు. 'శ్రీనగర్ నగరం గొప్ప సాంస్కృతిక వారసత్వంతో, ఐక్యతా భావంతో నిండిన వేదికగా నిలిచింది. జూడో పోటీలు మానవ సంబంధాలను, స్నేహాన్ని, ఐక్యతను పెంపొందించాయి. నిష్పక్షపాత క్రీడాస్ఫూర్తిని చాటిన ఈ పోటీలు మరపురాని జ్ఞాపకాలుగా నిలిచాయి," అని మంత్రి పేర్కొన్నారు.జూడో క్లస్టర్ విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక సంఘం, సాంకేతిక అధికారులు, రిఫరీలు, కోచ్‌లు, వాలంటీర్లకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి


## -మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్



**కడ్తాల్, అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యువతకు స్వయంకృషే శ్రీరామరక్ష అని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశంలో అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో టెంట్ హౌస్ వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, భీమన్ నాయక్, శంకర్ నాయక్ , పాండు నాయక్, రాజు నాయక్, మదన్ లాల్, అర్జున్, సేవ్య, సక్రు, లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## -మహిపాల్ రెడ్డి



**మనోహరాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద గ్రంథాలయానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో స్మార్ట్ టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "విద్యార్థుల కోరిక మేరకు టీవీని అందించాం. పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలి. గ్రంథాలయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దాలి," అని సూచించారు. యువత తెలిపిన వివరాల ప్రకారం, గతంలో కూడా మహిపాల్ రెడ్డి గ్రంథాలయానికి అనేక విధాలుగా సహాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావేద్ పాషా, నవీన్, ధర్మేంద్ర, గోవర్ధన్, వెంకట్ రెడ్డి, నితిన్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ కన్నుమూత



**జూలపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం హైదరాబాదులో చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను హైదరాబాదులోని ఆసుపత్రిలో చేర్చగా, చికిత్స పొందుతున్న సమయంలో తుదిశ్వాస విడిచారు. అతని మృతిపై స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, మార్కెట్ కమిటీ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# డిసిసి ఎన్నికల సమావేశంలో పాల్గొన్న నర్సారెడ్డి



**గజ్వేల్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా బ్లాక్ ఎ వర్గల్, ములుగు, మార్క్యూక్, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాతౌలే, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, స్థానిక స్థాయిలో నాయకత్వ నిర్మాణం, ఎన్నికల వ్యూహంపై కార్యకర్తలతో చర్చించారు.

# నేటి బీసీ బంద్‌కు దామరచర్లలో సంపూర్ణ మద్దతు

**దామరచర్ల, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా అడ్డుకున్న అగ్రకులాల కుట్రలకు వ్యతిరేకంగా న్యాయవ్యవస్థపై పోరాటానికి మద్దతుగా బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు నేడు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర బంద్‌కు దామరచర్ల మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొర్ర నాగు నాయక్, సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ మోహన్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ, జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు బైరం గురవయ్య,



సిఐటియు జిల్లా కార్యదర్శి బైరం దయానంద్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగాల వెంకటేశ్వర్లు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండ లక్ష్మణ్ గౌడ్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర మాద కుమార్, టీవీగూడెం గ్రామ అధ్యక్షుడు బత్తిని వెంకటేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రూపావత్ శివ చరణ్, కుర్ర నాగరాజు యాదవ్, కానసాని విజయ్, మన్నెం నాగయ్య, షేక్ సుభాని, మంజుల శ్రీకాంత్, ధనాల నాగరాజు, సాయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "బీసీల వాణిని గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపించేలా ఈ బంద్‌ను విజయవంతం చేయాలి. విద్యాసంస్థలు, వ్యాపార వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు, ట్రాన్స్పోర్ట్ వాహనాలు అన్నీ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలి. ప్రజలందరూ శాంతియుతంగా బంద్‌కు మద్దతు తెలపాలి," అని పిలుపునిచ్చారు.

## బీసీ బంద్ విజయవంతం చేయాలి

### కల్వకుర్తిలో రౌండ్ టేబుల్ సమావేశం



**కల్వకుర్తి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం నేడు నిర్వహించనున్న బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో బీసీ సబ్‌ప్లాన్ నాయకులు పాయిల్ల గోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ సభ్యుడు గుర్క జయపాల్ యాదవ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. సమావేశంలో వారు మాట్లాడుతూ "బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలుగుతారు. బంద్‌కు కల్వకుర్తి పట్టణంలోని కిరాణా దుకాణాలు, హోటళ్లు, సినిమా హాళు ్ల, చిరు వ్యాపారాలు, తోపుడు బండ్లు మూసివేయాలి. ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మేకల రాజేందర్, సదానందం గౌడ్, ఏపీ మల్లయ్య, బీ ఆంజనేయులు, వెంకటయ్య గౌడ్, రుక్కుల్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబీ దేవ్, శ్రీనివాసులు, ఎముక జంగయ్య, పలు పార్టీల బీసీ నాయకులు, జేఏసీ ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**దేవరకొండ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్లగొండ జిల్లా చందంపేట మండలంలోని గన్నెర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మతండాలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పిఏసియస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బధ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయతి నారాయణ రెడ్డి, నాయకులు రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సాదిక్, గోపాల్, రాజు, సేవ్య నాయక్, కోరెట్ల వెంకన్న, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ నగర్‌లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనుల పరిశీలన



**ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో 3.18 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఫంక్షన్ హాల్ ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం, ప్రహరీ గోడ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలి. ప్రహరీ గోడ తవ్వకాల్లో పగిలిన మంజీరా వాటర్ పైప్‌లైన్‌ను వెంటనే మరమ్మత్తు చేసి త్రాగు నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని జల మండలి అధికారులకు సూచించాం," అని తెలిపారు. "పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరబోతోంది. అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తున్నాం. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. వివాహాలు, సమావేశాలు, సభలు, జన్మదిన వేడుకలు వంటి కార్యక్రమాలకు ఇది అనుకూలంగా ఉంటుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జి. రవి, భాస్కర్, అగ్రవాసు, బాలస్వామి, పి. మహేష్, ప్రభాకర్, చంద్రయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం




**దేవరకొండ,అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ) దేవరకొండలో శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కళాశాల నుండి విద్యార్థులు విజేతలు గా నిలిచారు.ప్రథమ బహుమతి జి జానకి ,ద్వితీయ బహుమతి కే శిరీష ,తృతీయ బహుమతి జి జాహ్నవి ,లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావతి రవి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ ట్రస్ట్ తరపున సత్యనారాయణ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య, హనుమ, కొండల్ ,శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ బందుకు సర్పంచుల సంఘం పూర్తి మద్దతు

### సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్, అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.
బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా బంద్ చేపడుతున్న బీసీ సంఘాలకు సర్పంచుల సంఘం మద్దతు సంపూర్ణంగా ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు విద్య,ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు చట్ట బద్దంగా బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు నేడు చేపడుతున్న బందు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచుల జెఏసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,వివిధ మండలాల అధ్యక్షులు శారద,బీరప్ప,అంజయ్య గౌడ్, రాజేందర్,నాగయ్య తదితరులు ఉన్నారు.

## కరీంనగర్‌లో స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రారంభం



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) నూతన కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇంతకుముందు కమిషనర్ నివాసం పైన ఉన్న కార్యాలయాన్ని, పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ "నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుంది. వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలుగుతారు. పోలీస్ వ్యవస్థలో స్పెషల్ బ్రాంచ్ సేవలు కీలకమైనవి. శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమైనది," అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, యాదగిరిస్వామి, వాసాల సతీష్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు డివైజేఏసీ మద్దతు



**దేవరకొండ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించకుండా అడ్డుకున్న కుట్రలకు నిరసనగా బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు డివైజేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. దేవరకొండ పట్టణంలోని కార్యాలయంలో డివైజేఏసీ రాష్ట్ర చైర్మన్, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి కుల ఘనన చేపట్టారు. అందులో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్, జీవో విడుదల చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆమోదం పొందాకా, ఇంకా పెండింగ్‌లో ఉంచడం బీసీ సమాజాన్ని మోసం చేయడమే," అని పేర్కొన్నారు. "బీసీ ప్రధాని అని చెప్పుకునే మోదీ బీసీల పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్డినెన్స్‌ను ఆమోదించాలి. లేకపోతే దేశవ్యాప్తంగా ప్రజా పోరాటం ద్వారా బీసీ సమాజం తమ హక్కులను సాధించాల్సి ఉంటుంది. బీసీల న్యాయమైన డిమాండ్‌కు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలుస్తారు," అని తెలిపారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

**తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు - చారకొండ వెంకటేష్**



**కడ్తాల్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు మహిళల కళాశాలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డా. చారకొండ వెంకటేష్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ భవనాలు, ల్యాబ్, లైబ్రరీ తదితర విభాగాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి, వారి విద్యా ప్రగతి, వసతి మరియు ఆహార సదుపాయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కమిషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతూ, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యతోపాటు మంచి భవిష్యత్తు నిర్మించుకునే అవకాశం కలుగుతోంది అని అన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, బోధన విధానాలు, హాజరు, పాఠ్య ప్రణాళిక అమలు, విద్యార్థుల వ్యక్తిగత దృష్టి మరియు నైపుణ్యాభివృద్ధిపై చర్చించారు. ఉపాధ్యాయుల కృషి మరియు నిబద్ధతను ప్రశంసిస్తూ, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా బోధన కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా




విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ల్యాబ్‌ల ఆధునీకరణ, లైబ్రరీ విస్తరణ, క్రీడా వనరులు, స్వచ్ఛత మరియు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యాసంస్థలను కూడా సమాన స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందని, విద్యా రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని కమిషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, ఎస్ ఓ అనిత, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మ విజయ యాత్రకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**కొంపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన "ధర్మ విజయ యాత్ర" కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కుటుంబసమేతంగా పాల్గొని జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహాస్వామి దివ్యాశీస్సులు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన జగద్గురు మా ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరం. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, సద్గుణాల పెంపకం, సత్సంకల్పాల బలపరిచే అవకాశం లభిస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె. వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు మద్దతుగా 'బంద్ ఫర్ జస్టిస్' పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు మద్దతుగా 'బంద్ ఫర్ జస్టిస్' పోస్టర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రిజర్వేషన్ ఎవరి దయ కాదు, అది బీసీల హక్కు. ఔరేక్ దక్క రిజర్వేషన్ బందు పక్క నినాదంతో బంద్‌లో పాల్గొని మన హక్కులను సాధించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్డినెన్స్, జీవోలను



ఆమోదించకుండా పెండింగ్‌లో ఉంచడం బీసీ సమాజాన్ని మోసం చేయడమే. బీసీ ప్రధాని అని చెప్పుకునే మోదీ బీసీల పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారు," అని విమర్శించారు. "తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ రక్షించుకోవడమే బీసీ జేఏసీ బంద్ లక్ష్యం. ఈ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. వ్యాపార సంస్థలు, హెూటళ్లు, కళాశాలలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలి. చరిత్రలో నిలిచిపోయే విధంగా బంద్‌ను విజయవంతం చేయాలి," అని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నారోజు రత్నం చారి, ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పొలవేణి శ్రీహరి యాదవ్, నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, కండి సుధాకర్, లగి శెట్టి అశోక్, పులి నరసయ్య, బత్తుల బాల నరసయ్య, బోయ రాములు, యాది నరేందర్, జి. సత్తయ్య, జి. ప్రభు, వేముల జగదీష్, కోమాకుల కిరణ్ కుమార్, స్వామి యాదవ్, పులి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్నగర్‌లో సిపిఆర్ అవగాహన సదస్సు



**షాద్నగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిసర్కిటేషన్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి, కొందుర్గ వైద్యాధికారి డాక్టర్ అమృత జోసఫ్ పాల్గొని వివరాలు అందించారు.

డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ "సిపిఆర్ ప్రక్రియ మూడు ముఖ్యమైన దశల ద్వారా జరుగుతుంది.

స్టెప్ 1: పేషెంట్ అచేతనంగా ఉండి కదలికలేమి కనిపిస్తే, చదునైన ప్రదేశంలో పడుకోబెట్టి మెడ వద్ద పల్స్ చెక్ చేయాలి.

స్టెప్ 2: హార్ట్ ఆగిపోయినట్లు గుర్తించిన వెంటనే చాతి మధ్య భాగంలో నిమిషానికి 80–100 సార్లు, కనీసం 5 సెంటీమీటర్ల లోతుకు నొక్కాలి. చేతులు నేరుగా ఉండాలి.

స్టెప్ 3: ఒక నిమిషం తర్వాత పల్స్ చెక్ చేసి, అవసరమైతే ముక్కు మూసి నోటిలోకి ఆక్సిజన్ ఇవ్వాలి. ఇలా 20 నిమిషాల పాటు కొనసాగించాలి," అని వివరించారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. పేషెంట్‌కు సిపిఆర్ చేస్తుండగా, ఇతరులు వెంటనే 108 లేదా సమీప అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ– "ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రక్రియను నేర్చుకోవాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే శక్తివంతమైన పద్ధతి. నేర్చుకున్న సిపిఆర్ ప్రక్రియను చుట్టుపక్కల వారికి తెలియజేయాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ డివిజన్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్



**హైదరాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఆయన తన అనుచరులతో కలిసి భారాస అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీతను శాలువాతో సత్కరించి, అభ్యర్థితో కలిసి స్థానిక ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. కేసీఆర్ హయంలో అందిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ "కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ పాలనలో నగరం నాశనమైంది. జూబ్లీహిల్స్ ఓటర్లు ఈసారి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పబోతున్నారు. ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజారిటీతో విజయం సాధించబోతోంది. దాన్ని ఆపడం ఏ పార్టీ, ఏ నాయకుడి తరం కాదు," అని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు అమ్రాబాద్ మండలంలో మద్దతు



**అమ్రాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18న నిర్వహించనున్న బీసీ బంద్‌కు అమ్రాబాద్ మండల బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. బీసీలకు 42 శాతం రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతుగా ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ "బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుంది. బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి," అని పేర్కొన్నారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీతో పాటు అచ్చంపేట శాసన సభ్యుడు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వ్యాపారస్తులు, ప్రభుత్వ-ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు బంద్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హరి నారాయణ, వెంకటయ్య, కృష్ణయ్య, బాల్ సాయిలు, రాజారామ్, లక్ష్మణ చారి, తిరుమలయ్య, లాలయ్య తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మసీదు ప్రాంగణంలో చెట్ల నాటింపు, డ్రిప్ సిస్టం ప్రారంభం




**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని మస్జిద్ ఈ అఫ్జల్ బియాబని మసీదు మరియు ముస్లిం సమాధి స్థలంలో చెట్ల నాటింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మసీదు సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెట్లను కాపాడడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం అభినందనీయమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మసీదు పరిసరాల్లో మరిన్ని చెట్లు నాటాలని సూచించారు. సమాధి స్థలానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాదీముద్దీన్ సిద్ధిక్వి, ఖాజా అలీముద్దీన్ నిజామీ, సైద్ షా మహమ్మద్ క్వాద్రి, సమద్ నవాబ్, అబ్దుల్ సామీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం చేయాలి

**-మాజీ ఎంపిటిసి సభ్యుడు గోపాల్**



**కడ్తాల్, అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు నిర్వహించే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకుడు మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ తెలిపారు. గురువారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో ఆయన మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఒక శాంతియుత నిరసన రూపమన్నారు. బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు... కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, నాయకులు బాలకృష్ణ, పవన్ కుమార్, రవి, మొబీన్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న బొలెరో

**తప్పిన పెను ప్రమాదం**




**కేశంపేట , అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆర్టీసీ బస్సును బొలెరో ఢీకొన్న ఘటన కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. కేశంపేట మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కూలీలు జడ్చర్ల మండలం చిన్నఆదిరాలలో పత్తి తీసేందుకు బొలెరో వాహనంలో వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాణిపేట నుండి అఫ్జల్ గంజ్ కి బయలుదేరింది. తొమ్మిదిరేకుల గ్రామ సమీపంలోకి రాగానే బొలెరో వాహనం స్టీరింగ్ బోల్ట్ ఊడిపోయి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొంది. బొలెరో వాహనానికి ఆర్టిసి బస్సు అడ్డుగా ఉండడంతో కూలీలు కాలువలో పడిపోయే ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో రెండు వాహనాల ముందు భాగం పూర్తిగా దెబ్బతినగా ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం



**పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై అడ్వకేట్ రాకేష్ కిషోర్ బూటు విసరడానికి ప్రయత్నించిన ఘటనకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "చీఫ్ జస్టిస్‌పై దాడి చేయడం సుప్రీంకోర్టు వ్యవస్థపైనే దాడి చేసినట్లే. దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. దళితులు, ఎస్సీ ఉపకులాలు, ఎస్టీలపై దాడులు జరిగితే సహించేది లేదు," అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కదిరిపాడు నరసింహ, సీనియర్ నాయకులు దండు వెంకటయ్య, హనుమంతు, ఏసేపు, చెంది వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షుడు శీను, వంగూరి అశోక్, బేడ బుడగ జంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నిండిగొండ కృష్ణయ్య, సిద్ధార్థ, బాల మషన్న, మారేడు దీన్నే సురేష్, మరికల్ గ్రామ అధ్యక్షుడు స్వామి, జానీ, శ్రీనువాసులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తబల యాదగిరి, చిన్నకొత్తపల్లి ఏబేలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఉత్సాహంగా ఎకో బజార్






**హయత్‌నగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ ఆవరణలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఎకో బజార్‌ను నిర్వహించారు. పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం భాగంగా విద్యార్థులు 25 స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ వంటకాలు, మిల్లెట్, జ్యూసులు, చేనేత ఉత్పత్తులు, పుస్తక ప్రదర్శనలు, పిండి వంటకాలు, జ్యూట్ బ్యాగులు, మట్టి ప్రమిదలు, ఆవుపేడతో తయారైన ఉత్పత్తులు వంటి పర్యావరణ అనుకూల వస్తువులను విద్యార్థులే తయారు చేసి ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ "ఎకో బజార్ ఉద్దేశం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం. వృక్ష సంబంధ ఉత్పత్తుల వినియోగం ద్వారా అనేక సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. సహజ వనరులను కాపాడేందుకు యువత ముందుకు రావాలి," అని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక విద్య సేవకుడు నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలి. వ్యవసాయంలో సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలి. ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి. దేశీయ ధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాలి," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు నాలుగు గ్రీన్ బోర్డులను బహూకరించారు. పర్యావరణ పరిరక్షకుడు పాలడుగు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ – "ప్రకృతితో మమేకమై జీవించాలి. లక్ష వృక్షోత్సవం నిర్వహించాలి. భవిష్యత్తులో గాలిని కొనాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలి. దేశి విత్తనాలను కాపాడాలి. వ్యవసాయం కార్పొరేట్ చేతుల్లోకి పోకుండా జాగ్రత్త పడాలి," అని తెలిపారు. ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. యాదగిరి మాట్లాడుతూ "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. దీపావళిని స్వదేశీ ఉత్పత్తులతో జరుపుకోవాలి. విదేశీ క్రాకర్స్‌ను వదిలేయాలి. ప్రకృతి మనకు అందించిన గొప్ప ఆస్తి," అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమతి ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నరసింహ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ యాదగిరి రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, ధనరాజ్, ఎన్సీసీ ఏఎన్ఓ వెంకటేశ్వర్లు, నాగేంద్ర, నరసయ్య, మక్క, రమాదేవి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, బాల నరసింహ, శేఖర్, అపర్ణ చతుర్వేది, గీతా నాయక్, శ్రీపతి నాయుడు, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, దుర్గాప్రసాద్ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ బంద్‌ను విజయవంతం చేద్దాం

**హుస్నాబాద్‌లో ఐక్య సమావేశం**



**హుస్నాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం నిర్వహించనున్న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు పిలుపునిచ్చాయి. హుస్నాబాద్ పట్టణంలోని రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్య సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, బీజేపీ, బీఎస్పీ పార్టీలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బీసీ ఐక్యవేదిక కోఆర్డినేటర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ప్రతినిధులు మాట్లాడుతూ "బంద్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో జరిగే ఈ బంద్‌ను విజయవంతం చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, హోటల్స్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు, టీ స్టాల్లు అన్నీ బంద్‌లో పాల్గొనాలి. ప్రతి బీసీ బిడ్డ రోడ్డుపైకి వచ్చి నిరసన తెలియజేయాలి. బీసీలు అన్ని పార్టీల నుంచి ఏకతాటిపైకి రావాలి," అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బోలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, ఎండీ హాసన్, బంక చందు, కోమటి సత్యనారాయణ, చిత్తారి పద్మ, బీఆర్ఎస్ నుంచి ఆకుల వెంకన్న, ఎండీ అన్వర్, ఇంద్రాల సారయ్య, బొల్లి శ్రీనివాస్, బాషవేణి రాజయ్య, బీఎస్పీ నుంచి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సారయ్య, మెతుకు కొమురయ్య, సిపిఐ నుంచి గడిపే మల్లేష్, అయిలేని మల్లారెడ్డి, బీజేపీ నుంచి వరయోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బోడిగే వెంకటేష్, బట్టల వర్తక సంఘం నుంచి బూర్ల రాజయ్య, ముదిరాజ్ సంఘం నుంచి రాగుల శ్రీనివాస్, రజక సంఘం నుంచి పున్న సారయ్య, మేదరి సంఘం నుంచి ప్రతాపగిరి శ్రీనివాస్, ఇతర కుల సంఘాల నుంచి ముత్తోజు కుమారస్వామి, పారుపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**- డివైఎఫ్ఐ**




**కొత్తపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన పాటించని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రాన్ని సందర్శించిన ఆయన "ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన వైద్య సిబ్బంది మధ్యాహ్నం 2:30కి కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సులు మాత్రమే విధుల్లో ఉన్నారు. 13 మంది సిబ్బంది హాజరు కావాల్సి ఉంది. కొంతమంది సిబ్బంది సంతకాలు పెట్టి జీతాలు తీసుకుంటున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారి తనిఖీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కలెక్టర్ ప్రతి మండలంలో తనిఖీలు నిర్వహించి, సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకపోతే జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లకుపతి నాయక్, రవీందర్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత స్వదేశీ దీపావళి




**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రాంగణంలో "ఫేరియా ఫియెస్టా – 2" పేరిట పర్యావరణహిత స్వదేశీ దీపావళి ప్రదర్శన క్యాంపస్ ఎకో బజార్‌ను శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలసి హస్తకళా వస్తువులు, సహజ పదార్థాలతో తయారైన వినియోగ వస్తువులు, పాత వస్త్రాలతో సంచులు, విత్తన బంతులు, మట్టి బొమ్మలు, జొన్న అల్పాహారం, ఆయుర్వేద ఉత్పత్తులు, పత్ర కళా వస్తువులు, పర్యావరణ రంగవల్లులు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. సమన్వయకర్త డాక్టర్ నల్ల మనోజ్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో 'క్రియేటివ్ గెలాక్సీ' ప్రారంభం



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో "క్రియేటివ్ గెలాక్సీ" ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి ప్రారంభించారు. నర్సరీ నుంచి రెండో తరగతి విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలో ప్రకృతి పరిరక్షణ, కులవృత్తులు, పండుగలు, రాష్ట్రాల విశేషాలు చక్కగా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ "సృజనాత్మకత పెంపొందించేందుకు తరగతి గదిలో విశ్లేషణాత్మక బోధన అవసరం. ఒత్తిడి లేని విద్య ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, విజ్ఞానం పెరుగుతుంది," అని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రత్యక్ష, పరోక్ష పద్ధతుల్లో అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో నేర్చుకునే ప్రక్రియను బలపరుస్తున్నాం," అని తెలిపారు. తల్లిదండ్రులు యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాగృతిలో భారీగా చేరిన యువకులు, మహిళలు



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇరవై నాలుగో డివిజన్‌లో బీసీ కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు, మహిళలు తెలంగాణ జాగృతిలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ "కవితక్క నాయకత్వంలో జాగృతి సంస్థ తెలంగాణ సంస్కృతి, చరిత్ర పరిరక్షణకు కృషి చేస్తోంది. బతుకమ్మ పండుగను దేశ విదేశాల్లో గుర్తింపు పొందేలా చేసింది. మహిళా రిజర్వేషన్ సాధన, బీసీ హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించింది. ఈనెల 25 నుంచి 'జనం బాట' పర్యటన ప్రారంభమవుతుంది," అని తెలిపారు. లక్ష్మణ్‌తో పాటు ఆకాష్, సాయి, రాజు, ప్రభాకర్, అక్షయ్ తదితరులు జాగృతిలో చేరారు. కార్యక్రమంలో అంకం శివరాణి, మేకల తిరుపతి, ఎంఏ రాజి, గాలిపెల్లి రత్నాకర్, శ్రీరాముల రమేష్, పూసాల పవన్, విద్యాసాగర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కాలనీలో కార్డన్ సెర్చ్

## 124 వాహనాలు స్వాధీనం



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిమ్మాపూర్ ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్థుల నివాసాలపై తనిఖీలు జరిపి, ధృవపత్రాలు లేని 117 బైకులు, 7 ఆటోలు సహా 124 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానికులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, కాలనీ భద్రత కోసం 55 కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్, బిల్లా కోటేశ్వర్, ప్రదీప్, శ్రీలత, పుల్లయ్య, సరిలాల్, ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం

## ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతుల డిమాండ్ మేరకు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కొత్తగట్టు, గద్దపాక, తాడికల్, కేశవపట్నం గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తూకాల్లో మోసాలకు తావు లేదు. తేమ పేరిట కోతలు ఉండవు. రైతులకు గడువులోగా డబ్బులు జమ చేస్తాం. నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలి. మద్దతు ధర పెంచిన రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తిస్తోంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, జిల్లా కార్యదర్శులు మల్లారెడ్డి, తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఇతర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



**మానకొండూర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను సన్మానించిన ఎస్సి సెల్ అధ్యక్షుడు అశోక్




**కడ్తాల్, అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ నుంచి ఆమనగల్ వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్టంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు ఎమ్మెల్సీకి వివరించినట్లు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్, కడ్తాల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈర్లపల్లి మల్లేష్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కడ్తాల్, అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన కాశీనాథ్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ రూరల్ మండలంలోని బహద్దూర్ ఖాన్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అందరికీ పక్కా ఇళ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం. నియోజకవర్గానికి 3500 ఇళ్లు నిర్మించనున్నాం," అని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఆకుల రమ్య, రవీందర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, ఇతర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

## అడిచెర్ల రాజు



**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించనున్న బీసీ బంద్‌ను పార్టీలకు అతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడిచెర్ల రాజు పిలుపునిచ్చారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, జీవో ద్వారా బీసీల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. బీసీల ఐక్యతను చాటిచెప్పే ఈ బంద్‌లో వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. బీసీ జేఏసీ ద్వారా రాష్ట్రంలోని బీసీలందరిని ఏకం చేసి, చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగించాలని, అందరూ సహకరించాలని సూచించారు.

# బీసీ బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



**ఎలిగేడు, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18న నిర్వహించనున్న బీసీ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతుగా ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పార్టీ వర్గాలు పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ పార్టీ జీవోల పేరుతో బీసీలను మోసం చేస్తోందని, బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఐక్యంగా బంద్‌ను నిర్వహిస్తున్నాయని ఎలిగేడు మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలు, ప్రభుత్వ -ప్రైవేట్ పాఠశాలలు, దుకాణాలు, వ్యాపార సముదాయాలు బంద్‌లో పాల్గొనాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల బీసీ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పెద్ది సమ్మయ్య, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బింగి రాజు, బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.



సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఈరోజు నామినేషన్ దరఖాస్తు చేసిన తూంకంట అంక్ష రెడ్డి.

# బుగ్గరామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

-ఆరుట్ల బుగ్గజాతర సమీక్ష సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
-మంచాల మండలంలో రూ. 175 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
మంచాల మండలం ఆరుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మంచాల మండలంలోని ఎల్లమ్మతండా బోడకొండ ఆంబోత్ తండా గ్రామాల్లో మరియు ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద పర్యటించిన ఆయన రూ. 175 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బుగ్గజాతర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... లక్షలాదిగా భక్తులు పాల్గొనే బుగ్గజాతర ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ



పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, ఆర్డీవో అనంత రెడ్డి ఏసీపీ కేపీవీ రాజు , మంచాల ఎంపీడీఓ బాలశంకర్ , తాసిల్దార్ ప్రసాదరావు దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుండెమోని జయమ్మ మల్లేష్ , మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్ , కొర్ర పాండు , వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్, గోరె వీరేష్ ,సుంకరి పండరీనాథ్, అనంగల్ల యాదయ్య , మిద్దె శ్రీనివాస్ గౌడ్ ,మేగవత్ మోహన్ నాయక్ , సపవత్ శ్రీధర్ నాయక్ , మంగ శ్రీనివాస్ నాయక్, కొర్ర శ్రీనివాస్ నాయక్ , కావలి శ్రీనివాస్, రాందాస్ నాయక్ , పల్లాటి జయానందం , కావలి బుగ్గరాములు , గుడిమల్ల చంద్రయ్య ,మాసయ్య గౌడ్ , మార సురేష్ రాజు నాయక్ ,ఎర్పుల రాజు , మాధగోని జంగయ్య గౌడ్, లక్ష్మానాయక్ , దాసు గౌడ్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ బుగ్గ రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు వెదిరే రమణారెడ్డి, ఎన్నిదుల సురేష్ , దాసరమోని రమేష్ , మానిపాటి వెంకటేష్, పంబాల బుగ్గరాములు , రావుల భాషయ్య , చెరుకు నర్సింహా , బుట్టి కృష్ణ, కావలి రమేష్ , భరత్ రెడ్డి, కిషన్ నాయక్ కొంకని విజయ్ , రాజేష్ యాదవ్ , మంతని శివ యాదవ్, వస్పరి కుమార్ , లచ్చగారి జంగారెడ్డి, ఆర్ల శ్రీకాంత్ , పాండాల శ్రీనివాస్ , ఎండి అశ్రఫ్ ,అనిల్ , రాజు బత్తుల , రాజు , దాసరమోని అశోక్ స్వామి నాయక్ ,జనార్దన్ నాయక్ , రావుల ఆనంద్ పాల్గొన్నారు.

# పిల్లలలో లోపపోషణ నివారణకు పటిష్ట చర్యలు

**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఐసీడీఎస్, ఆరోగ్య శాఖల ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా శుక్రవారం సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ – "ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల్లో సేవలను పర్యవేక్షిస్తున్నాం. మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందిస్తున్నాం. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు, సరైన పోషకాహార సూచనలు అందించడంతో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారు," అని వివరించారు. అంగన్వాడీల్లో పిల్లల చదువుతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బరువు, ఎత్తు పర్యవేక్షణతో



పాటు అవసరమైనవారిని ఎన్ఆర్సీ కేంద్రాలకు రిఫర్ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సాగు చేసి మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని చెప్పారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు, గర్భిణీ–బాలింతలకు ఐరన్ మాత్రలు అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అవసరమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ– "మహిళలు కుటుంబ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సభల ద్వారా మహిళల ఆరోగ్యంపై చైతన్యం కల్పించడం అభినందనీయం. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలను అమలు చేస్తోంది. మహిళలు ఆర్థికంగా సాధికారత సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ ఆటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి రజిత, ఎంపీడీఓ రాము, సిడిపీఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

-లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అందజేత
-విద్యతోనే బంగారు భవిష్యత్తు
-ఎన్నారై గంగుల వెంకటరమణ రెడ్డి



**వరంగల్, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
లోడీ సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో హెచ్ఐవి బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కాజీపేట ఫాతిమా నగర్ లోని లోడీ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్నారై గంగుల వెంకటరమణ రెడ్డి హాజరై పిల్లలకు న్యూట్రీషియన్స్ అందజేశారు. ఈ సందర్భంగా లోడి సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు మాట్లాడుతూ హెచ్ఐవి తో జీవిస్తున్న పిల్లలకు వారి కుటుంబాలకు లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి న్యూట్రిషన్ సపోర్ట్ అందజేయడం జరుగుతుందన్నారు. గత 14 సంవత్సరాలుగా హెచ్ఐవి పిల్లలకు న్యూట్రిషన్ తో పాటు పిల్లల పై చదువుల కోసం ఎన్నారై గంగుల వెంకటరమణ రెడ్డి ఆర్థిక సహాయం అందజేస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. డబ్బు అందరికీ ఉంటుంది కానీ దానం చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని, గంగుల వెంకటరమణారెడ్డి సహకారంతో చదువుకున్న పిల్లలు ప్రస్తుతం కొంతమంది ఉద్యోగం చేసుకుంటూ తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా పిల్లలు ప్రతి నెల క్రమం తప్పకుండా ఏఆర్టి మందులు వాడుతూ సరైన సమయంలో ప్రతి ఒక్కరూ వైరల్ లోడ్ టెస్ట్ చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం గంగుల వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లోడీ సాంఘిక సేవ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. హెచ్ఐవి పిల్లల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, వారికి సమయానికి న్యూట్రిషన్ అందజేయడం, మా జీవితం ఇక అయిపోయింది అనుకునే వారికి మేమున్నామంటూ భరోసా కల్పించి ఎల్లవేళలా వారికి అండగా ఉంటున్నారని అన్నారు.విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని



ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నారు.పై చదువులకోసం నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. లోడీ సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు, బాలశౌరి, సురేష్,కిరణ్ కుమార్, ఫీల్డ్ కార్యకర్తలు గా పనిచేస్తున్న శిరీష,అనిత, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 150 మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ ల రిజర్వేషన్‌ను అడ్డుకున్నది బీజేపీ ప్రభుత్వం

- మ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి అక్టోబర్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని BJP ప్రభుత్వమేనని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. రెండు నాలుకల వైఖరి ప్రదర్శించే BJP నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలతోపాటు దేశ ప్రజలందరికీ స్పష్టమైందన్నారు. బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించేందుకు తెలంగాణ నుంచి అఖిలపక్ష ప్రతినిధులు ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వక విజ్ఞప్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరినా, కేంద్రం ఎటువంటి స్పందన ఇవ్వలేదని చెప్పారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కి వ్యతిరేకంగా నిర్వహించనున్న బీసీ బంద్ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి, ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మేఘారెడ్డి తెలిపారు.

# బీసీ బంద్‌కు అమ్రాబాద్ మండలంలో మద్దతు



**అమ్రాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈనెల 18న నిర్వహించనున్న బీసీ బంద్‌కు అమ్రాబాద్ మండల బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. బీసీలకు 42 శాతం రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతుగా ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ – "బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుంది. బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి," అని పేర్కొన్నారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీతో పాటు అచ్చంపేట శాసన సభ్యుడు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వ్యాపారస్తులు, ప్రభుత్వ –ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు బంద్‌కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హరి నారాయణ, వెంకటయ్య, కృష్ణయ్య, బాల్ సాయిలు, రాజారామ్, లక్ష్మణ చారి, తిరుమలయ్య, లాలయ్య తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన






**నుస్తులాపూర్, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నుస్తులాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యార్థులు బాల్యం నుండే మంచి నడవడికను అలవర్చుకోవాలి. చదువు మాత్రమే కాదు, చట్టాలపై అవగాహన కూడా అవసరం. సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఇతర న్యాయ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి," అని సూచించారు. ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్, న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు ఎ. కిరణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం ముగ్గుల పోటీలు

**కరీంనగర్, అక్టోబర్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్య రహిత సమాజం స్ఫూర్తిని ప్రతిబింబించే ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. యువత, మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో "మత్తు మాయ" అనే భావనను చెరిపేసేలా, "మార్పు మన తోటే ప్రారంభం కావాలి" అనే సంకల్పంతో ప్రతి మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మండల స్థాయిలో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి, వారితో జిల్లా స్థాయి పోటీలు శ్వశక్తి కాలేజ్ (డిఆర్‌డిఏ) కరీంనగర్ ఆవరణలో నిర్వహించారు. ఈ పోటీలను డిఆర్‌డిఓ



శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కమ్యూనిటీ ఎడ్యుకేషన్ విభాగం, సఖి (డబ్ల్యూఓ) కౌన్సిలర్ పద్మావతి, అడ్డల్ (డిఆర్‌డిఓ) జక్కుల రవికుమార్, సమిళ్ల కరుణాకర్, డీపీఎం ఐబీ అధ్యక్షులు సభిత, జస్ (ఏసీసీ) సృజన, వేణు, డీపీఎం నాన్‌ఫారం తిరుపతి, డీపీఎం ఫైన్, ఏపీఎంలు, ఇతర ఎస్ఇఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల చదువులు, కుటుంబ జీవితం దెబ్బతింటోందని, ఈ మాయను ఎదుర్కొనే మార్గం డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా సాధ్యమవుతుందని నిర్వాహకులు వివరించారు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన "నషా ముక్త్ భారత్ అభియాన్" ద్వారా మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు రాష్ట్రంలో డీ-అడిక్షన్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ పోటీల్లో తిమ్మాపూర్ మండలానికి చెందిన కస్తూరి స్వరూప, మల్లం భవాని, కొత్తపల్లి మండలానికి చెందిన పాలోజీ ప్రియాంక విజేతలుగా నిలిచారు. మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**కాల్వ శ్రీరాంపూర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాలు ఈనెల 18న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం నాడు కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ "బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలన్న లక్ష్యంతో బీసీ కుల గణనను చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే చెందుతుంది. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుంచే కాంగ్రెస్ పార్టీ నినాదంగా తీసుకుంది. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్‌కు పంపినప్పటికీ



స్పందన రాలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించాం. అయినప్పటికీ కేంద్రం నుంచి ఫలితం రాలేదు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఆసక్తి లేదని స్పష్టమైంది," అని విమర్శించారు. 'రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్‌ను ఒప్పించలేకపోతున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించింది. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాలి," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజనావేన సదయ్య, ఓదెల మల్లికార్జున స్వామి, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు టిపిటిఎఫ్ మద్దతు

**హైదరాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో బీసీ సంఘాలు ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి ఒక ప్రకటనలో మాట్లాడుతూ "ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా వెనుకబడిన బీసీ ప్రజలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి. విద్య, ఉద్యోగ, పరిపాలనా రంగాల్లో సమాన అవకాశాలు అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ బంద్‌ను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ పిలుపునిచ్చింది.


# బీసీ బంద్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మద్దతు



**హైదరాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. శనివారం జరగనున్న ఈ బంద్‌కు మద్దతుగా శుక్రవారం వివిధ శాఖలకు చెందిన బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డిని కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ "బీసీలకు రాజ్యాంగబద్ధంగా సమాన హక్కులు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్లు అత్యవసరం. ఈ డిమాండ్‌కు మద్దతుగా జరగనున్న బంద్‌ను విజయవంతం చేయాలి," అని పేర్కొన్నారు. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో స్టేట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు వర్మ, మెడికల్ అండ్ హెల్త్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వారాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీసీ బంద్ వేడి వనపర్తిలో మొదలైంది





**వనపర్తి అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రేపటి బీసీ బంద్‌కు మద్దతుగా వివిధ రాజకీయ పార్టీలు తమ తమ జెండాలతో బైక్ ర్యాలీలు, నినాదాలు నిర్వహించడంతో వనపర్తి పట్టణం ఉద్రిక్తంగా మారింది. పట్టణంలోని వివేకానంద చౌరస్తా, పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాల్లో యువత భారీగా బైక్ ర్యాలీల్లో పాల్గొంది. ర్యాలీలను అదుపులోకి తెచ్చేందుకు పట్టణ పోలీస్ సిబ్బంది అడ్డుకోవడంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.పోలీసులు వాహనాలను పక్కదారి పట్టించడంతో పరిస్థితి క్రమంగా సర్దుబాటు అయింది. రేపటి బంద్ దృష్ట్యా పట్టణంలో అదనపు పోలీస్ బలగాలను మోహరుస్తున్నారు.

# బీజేపీ గూటికి చేరిన నాయకులు

**ఆమనగల్లు, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం పోలెపల్లి, కొత్తకుంట తండా గ్రామ పంచాయతీలో బీజేపీ



202 బూత్ అధ్యక్షుడు కేతావత్ పత్య ఆధ్వర్యంలో పార్టీకి కొత్తగా చేరిన నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరెటి నర్సింహా, జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి ఒగ్గు ప్రభాకర్, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ పాల్గొన్నారు. కేతావత్ పత్యా నాయక్, మారం సత్యం బీజేపీ గూటికి చేరినట్లు ప్రకటించారు. పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ప్రజాసేవకు అంకితమై పనిచేయాలని వారు సంకల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "బీజేపీ పాలనలో గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, యువతకు అవకాశాలు మెరుగవుతున్నాయి. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మారం వెంకటేష్, నాయకులు కేతావత్ లాలు, పాపర్ల బోర్డు వెంకట్ రామ్, సురేష్, బూత్ అధ్యక్షులు కొడిగని శ్రీశైలం, సీనియర్ నాయకులు కొడిగని వెంకటయ్య, తుమ్మల మల్లేష్, కొడిగని వెంకటయ్య, కేతావత్ బుద్ధరాం, అశోక్, రమేష్, లాలు, ఆంగోతు విజయ్, మారం లక్ష్మయ్య, ఓర్సు శ్రీకాంత్, పాండు, అంజయ్య, కేతావత్ కుభ్య, బానావత్ పన్ని, మోత్య, బుజ్జి, మోతి, బాల్ రాజ్, కేతావత్ శివుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు



**కల్వకుర్తి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులు భోజన వర్కర్లు సమ్మెలో ఉండడంతో గత రెండు రోజులుగా భోజనం లేకుండా ఉండిపోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "హాస్టల్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు అండగా నిలవాలి. రాష్ట్రంలోని హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. విద్యార్థులు ధర్నా చేస్తున్న పరిస్థితిని చూస్తూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణం. విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్ద కాలయాపన జరుగుతోంది. శాసనసభ సభ్యులకు విద్యార్థుల గోడును వినే సమయం లేదు, సమస్యను పరిష్కరించే చిత్తశుద్ధి లేదు," అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్, పట్టణ అధ్యక్షుడు మధు, మాజీ జెడ్పీటీసీ నరసింహా, నాయకులు జ్యోతయ్య, సుశీల, దారమోని గణేష్, నరేష్ గౌడ్, వంశీ, రమేష్ గౌడ్, గుమ్మకొండ రాజు, వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్, సురేష్ గౌడ్, మేకల శ్రీనివాసులు, వహీద్, ఖాదర్, నూనె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయదారులు నిబంధనలు తప్పక పాటించాలి




**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బాణాసంచా విక్రయదారులు అన్ని నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఫైర్ డిపార్ట్మెంట్, తహసిల్దార్, సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి," అని తెలిపారు. పట్టణాల్లో ఎక్కువ సంఖ్యలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసినట్లయితే అవి విశాల ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. దుకాణాల వద్ద నీళ్లు, ఇసుక తప్పనిసరిగా నిల్వ ఉంచుకోవాలి. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ప్రాణ నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.దుకాణాలను రద్దీ ప్రదేశాల్లో, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, పెట్రోల్ బంకుల సమీపంలో, ఎలక్ట్రిక్ వైర్ల క్రింద ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. పాత వైర్లు, అతికించిన వైర్లు వాడకూడదని, జనరేటర్‌ను దుకాణానికి 15 నుంచి 20 మీటర్ల దూరంలో ఉంచాలని సూచించారు. దుకాణాల్లో 18 ఏళ్లు పైబడినవారే పనిచేయాలని తెలిపారు. విక్రయదారులు, వినియోగదారులు ఇద్దరూ జాగ్రత్తలు పాటించి సురక్షితంగా, సంతోషకరమైన వాతావరణంలో దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# ముంపు బాధితులకు న్యాయం చేసిన మంత్రి వివేక్



**చెన్నూర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయడంలో చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మరోసారి తన హామీని నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, కోటపల్లి మండల రైతులకు రూ.10 కోట్ల పరిహారం మంజూరు చేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. డిసెంబర్ 18 తర్వాత మొదటి విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ కానుంది. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని మంత్రి వివేక్ స్పష్టం చేశారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకా ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భూపాలపల్లి మండలం మోరంచపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం ప్రారంభించారు. పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. అధిక వర్షాల కారణంగా పశువులు వ్యాధుల బారిన పడుతున్నాయని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. యజమానులకు మల్టీ మిక్స్ పౌడర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి మంజూరు నగర్‌లో నూతన ట్రీమ్స్ మెన్స్ పార్లర్‌ను ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**మంచిర్యాల, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. జైపూర్ మండలం గంగిపల్లి, షెట్‌పల్లి గ్రామాల్లో నిర్మాణ పురోగతిని పరిశీలించిన ఆయన, లబ్ధిదారులకు అవగాహన కల్పించి, పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బేస్‌మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా బిల్లులు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వేలాల గ్రామంలోని ఇసుక రీచ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరగాలని, అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ మద్దతు: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన అక్టోబర్ 18న తెలంగాణ బంద్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. 'కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసి కేంద్రానికి పంపాం. హైకోర్టు స్టే వచ్చినా, న్యాయపరంగా పోరాటం కొనసాగుతుంది. బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలి," అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు బిల్లులపై మౌనంగా ఉండటం దురదృష్టకరమని విమర్శించారు. "బీసీలకు నోటి కాడికి వచ్చిన హక్కును లాక్కోవద్దు. చిత్తశుద్ధితో ముందుకు పోతున్నాం. బంద్ విజయవంతం చేయాలి," అని పిలుపునిచ్చారు.

# జగిత్యాలలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్ష నియామకంపై సమావేశం




**జగిత్యాల, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగిత్యాల డీసీసీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా "సంఘటన్ సృజన్ అభియాన్" పేరుతో శుక్రవారం ఏబీ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజ్ ఆదేశాలతో ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని పార్టీ బలోపేతానికి సూచనలు చేశారు. ప్రతి కార్యకర్తకు గుర్తింపు దక్కేలా సమిష్టిగా పార్టీని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐసీసీ పరిశీలకులు జై కుమార్, పీసీసీ పరిశీలకులు ఫక్రుద్దీన్ రాయ్, కేతురి వెంకటేష్, బాసిత్ తదితరులు స్థానిక నేతలతో చర్చలు జరిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం




**కరీంనగర్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సబిత, మెప్మా పీడీ స్వరూప రాణి, మెడికల్ ఆఫీసర్ సఫుర్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. మహిళలు శుక్రవారం సభలో తమ సమస్యలు వినిపించుకోవచ్చని, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అన్నప్రాసన కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

# వేములవాడకు రానున్న శృంగేరి జగద్గురులు



**వేములవాడ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ విజయ యాత్రలో భాగంగా ఈ నెల 19, 20 తేదీల్లో వేములవాడకు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఘన స్వాగతం పలకేందుకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో ఏర్పాట్లపై ఓపెన్ స్లాబ్‌లో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, "ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులవ్వాలి. జగద్గురుల పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 150 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడుతున్నాం. 100 ఏళ్లకు సరిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి," అని తెలిపారు. 19వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు తెలంగాణ చౌక్ వద్ద ప్రజలంతా చేరి "నా భూతో నా భవిష్యత్తు" అనే రీతిలో స్వామివారికి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

# స్వచ్ఛత పక్వాడ ప్రారంభం



**రామడుగు, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం భాగంగా వెంకట్రావుపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభ సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేవూరి కరుణాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛ తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రతపై వ్యక్తిగత బాధ్యతను గుర్తించి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవిశెట్టి ఆంజనేయులు, రవీందర్, గీత, షామ దత్తు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ అధ్యక్షుడు



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ శుక్రవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉపఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. నవీన్ యాదవ్ ప్రజల మద్దతుతో విజయం సాధించాలని ఆకాంక్షించిన ఎంగలి ప్రసాద్, "సామాజిక సేవకు అంకితమై, ప్రజలతో మమేకమయ్యే నాయకత్వం నవీన్ యాదవ్‌దే. ఆయన అభ్యర్థిత్వం పార్టీ బలోపేతానికి దోహదపడుతుంది," అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం బంద్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు



**చొప్పదండి, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గంలో షాపులు, కళాశాలలు బంద్‌కు మద్దతు తెలుపనున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరులు బంద్‌ను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు.

# బీసీ బంద్‌కు హనుమకొండ డీసీసీ మద్దతు




**హనుమకొండ, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18న రాష్ట్ర బంద్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ నేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి బంద్‌కు మద్దతు కోరారు. ఈ సందర్భంగా "బంద్ ఫర్ జస్టిస్" పోస్టర్‌ను ఆవిష్కరించారు.నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ చారిత్రాత్మక పోరాటానికి ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లకు అడ్డుకట్ట వేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తడుక సుమన్ గౌడ్, బొనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, వైద్యం రాజగోపాల్, శోభారాణి, యుగేందర్ యాదవ్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ఘటనపై విచారణ చేపట్టిన ఎస్సీ కమిషన్



**హుస్నాబాద్, అక్టోబర్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లెలగడ్డలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి సనాదుల వివేక్ అనుమానాస్పద మృతి ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు శుక్రవారం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులు, బాధిత తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన కమిషన్, నెలరోజుల్లో పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపింది. లోటుపాట్లు ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.